జడ్పీ డిప్యూటీ సీఈవో విచారణ

వీణవంక, మే 3: చల్లూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఎదుట చిరువ్యాపారులు దుకాణాలు ఏర్పాటు చేసుకోవడంపై జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్‌కుమార్ విచారణ చేపట్టారు. పాఠశాల ఆవరణను ఆక్రమించి కొందరు షాప్స్ ఏర్పాటు చేసుకున్నారని ఇప్పలపల్లి గ్రామానికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు రఘునాథరెడ్డి సీఎంవో కార్యాలయంలో ఫిర్యాదు చేయగా, శనివారం మండల అధికారులతో కలిసి జడ్పీ డిప్యూటీ సీఈవో పవన్‌కుమార్ గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు దుకాణదారులను విచారించారు. నివేదికను ఉన్నతాధికారులకు అందించనున్నట్లు జడ్పీ డిప్యూటీ సీఈవో తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, ఎంఈవో ఎస్.శోభారాణి, ఎంపీవో సురేందర్, చిరువ్యాపారులు, తదితరులు పాల్గొన్నారు.

'వివేకానంద'లో ఉత్సాహంగా ప్రతిభా పోటీలు

కమాన్‌చౌరస్తా, మే 3 : జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ పీజీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం 'వరల్డ్ ప్రెస్ ఫ్రీడమ్ డే' సందర్భంగా పత్రిక స్వేచ్ఛపై ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రభావం అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు ప్రిన్సిపాల్ డాక్టర్ సీహెచ్ శ్రీనివాస్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఏసీపీలో బి. సంపత్ కుమార్, ఏవో బి. శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు సాగర్, మహేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
PLOT FOR SALE
★KNR తీగలగుట్టపల్లిలో KCR బిల్డింగ్ దగ్గర అయోధ్యనగర్‌లో 50 & 30 ఫీట్ల రోడ్లతో 194 చ.గ.ల టు ఫేసింగ్ ప్లాటు అమ్మబడును. సెల్: 96183 37209, 76710 65100.
NTK-330283
FINANCIAL SERVICES
★Sharing-Properties available for Private Finance and Bank Loans around Hyderabad. Visit at KPHB Office. Ph: 7032631468.
NT-336491-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

నేడే నీట్

- జిల్లా వ్యాప్తంగా ఏడు సెంటర్లు..
- 2,975మంది విద్యార్థులు
- ఏర్పాట్లు పూర్తి

తిమ్మాపూర్/ కమాన్‌చౌరస్తా, మే 3: ఎంబీబీఎస్, బీడీఎస్ కోర్సుల్లో చేరేందుకు దేశవ్యాప్తంగా నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ ఆధ్వర్యంలో జాతీయస్థాయిలో నిర్వహించే నీట్ పరీక్ష ఆదివారం జరుగనున్నది. జిల్లా వ్యాప్తంగా ఏడు సెంటర్లలో 2,975మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానుండగా, అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. పరీక్ష మధ్యాహ్నం 2నుంచి 5గంటలకు వరకు జరుగనుండగా.. ఉదయం11గంటలకే విద్యార్థులను కేంద్రాల్లోకి అనుమతిస్తారు.

పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్

నీట్‌ను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. శనివారం సాయంత్రం అల్గునూర్‌లోని కేంద్రీయ విద్యాలయంలో సెంటర్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. ఐడీ ప్రూఫ్‌లు పరిశీలించాలని, క్షుణ్ణంగా చూసిన తర్వాతే లోనికి అనుమతించాలన్నారు.

కేంద్రీయ విద్యాలయంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

జవాబు పత్రాల తరలింపునకు పటిష్ట బందోబస్తుండాలన్నారు. నీట్‌కు సంబంధించి సందేహాల నివృత్తి కోసం 0878-2997247 నంబరులో సంప్రదించాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, తహసీల్దార్ కర్ర శ్రీనివాస్‌రెడ్డి, ఎన్‌వైకే కోఆర్డినేటర్ రాంబాబు, క్వాలిటీ కోఆర్డినేటర్ అశోక్‌రెడ్డి, ఆంజనేయులు, ఇతర అధికారులు తదితరులున్నారు.

నేత్రదానంతో ఇద్దరికి చూపు

సైదాపూర్, మే 3: ఆకునూర్ గ్రామానికి చెందిన మద్దూరి వినోద అనారోగ్యంతో మృతి చెందగా, ఆమె కుటుంబ సభ్యులు నేత్రదానానికి అంగీకరించడంతో ఇద్దరికి చూపు లభించిందని తెలంగాణ నేత్ర అవయవ శరీర దాతల అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. వరంగల్ ప్రాంతీయ నేత్ర వైద్యశాల ఎల్వీ ప్రసాద్ నేత్ర సేకరణ టెక్నీషియన్ ద్వారా నేత్రదానం కార్నియా సేకరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమి పరిశీలన

చిగురుమామిడి, మే 3: బొమ్మనపల్లి గ్రామంలో ఐకేపీ (సెర్ప్) ధాన్యం కొనుగోలు కేంద్రం కోసం 685 సర్వే భూమిని కరీంనగర్ ఆర్డీవో మహేశ్వర్ శనివారం పరిశీలించారు. రైతులకు ప్రయోజనకరంగా ఉంటుందా అని గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడ వివిధ పార్టీల నాయకులతో పాటు ఐకేపీ సీఏలు జ్యోతి, సుజాత, నిర్మల, జ్యోతి తదితరులు ఉన్నారు.

రీయింబర్స్‌మెంట్ విడుదలపై జాప్యమెందుకు?

- డిగ్రీ పరీక్షలు వాయిదా పడుతున్నా పట్టించుకోరా..
- ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి

కమాన్‌చౌరస్తా, మే 3: ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయడంలో ప్రభుత్వం ఎందుకంత జాప్యం చేస్తున్నదని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి మండిపడ్డారు. బకాయిలు విడుదల కాకపోవడంతో డిగ్రీ పరీక్షలు వాయిదా పడుతున్నా.. విద్యార్థుల జీవితాలతో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నదని ధ్వజమెత్తారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని స్థానిక బద్ధం ఎల్లారెడ్డి భవన్‌లో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వానికి కమీషన్లు రావనే ఫీజు బకాయిలు విడుదల చేయడం లేదా అని ప్రశ్నించారు. ప్రభుత్వం వెంటనే డిగ్రీ పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని.. లేకపోతే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి ఇంటిని ముట్టడిస్తామని హెచ్చరించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేశ్, నగర కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నగర నాయకులు సందీప్ రెడ్డి, వినయ్, శ్రవణ్, రాజేశ్, శివ తదితరులు పాల్గొన్నారు.

వక్ఫ్ చట్టం సవరణ ఉపసహరించుకోవాలి

తెలంగాణచౌక్, మే 3: ముస్లింల హక్కులను హరించేలా కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టంలో చేసిన సవరణ ఉపసహరించుకోవాలని సీపీఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం డిమాండ్ చేశారు. ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో శనివారం తెలంగాణచౌక్ నుంచి కలెక్టరేట్ వరకు నిర్వహించిన నిరసన ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, వక్ఫ్ చట్ట సవరణను సీపీఎం వ్యతిరేకిస్తున్నదన్నారు. మైనార్టీలు తమ హక్కుల సాధనకోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాటాలను కొనసాగించాలన్నారు. అనంతరం కలెక్టర్ పమేలా సత్పతికి వినతి పత్రం అందజేశారు.

5 నుంచి రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్

గంగాధర/వీణవంక, మే 3: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రైతు గుర్తింపు కార్డుల రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని 5వ తేదీ నుంచి నిర్వహిస్తున్నట్లు గంగాధర ఏడీఏ ప్రియదర్శిని, వీణవంక ఏఈవో శనివారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఆధార్‌తో దేశంలోని ప్రతి పౌరుడికి గుర్తింపు ఇచ్చినట్లుగానే ప్రతి రైతుకు 11 నంబర్లతో విశిష్ట సంఖ్య (యునిక్ కోడ్) కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. వ్యవసాయాన్ని పూర్తిగా డిజిటలైజేషన్ చేయాలనే సంకల్పంతో ఈ ప్రాజెక్ట్‌ను చేపట్టారని, ఈ వివరాల ఆధారంగానే పీఎం కిసాన్, ఎన్ఎఫ్ఎస్ఎం వర్తిస్తుందని తెలిపారు. రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌కార్డుకు లింక్ ఉన్న ఫోన్ నంబర్‌తో కూడిన మొబైల్‌ను వెంటబెట్టుకొని సమీపంలోని వ్యవసాయశాఖ అధికారి, విస్తరణ అధికారిని సంప్రదించాలని సూచించారు.

అలరించిన అన్నమాచార్య కీర్తనలు

కమాన్‌చౌరస్తా, మే 3 : జిల్లా కేంద్రంలోని సప్తగిరి కాలనీ కోదండ రామాలయ ప్రాగణంలో లీడ్ ఇండియా నేషనల్ క్లబ్, స్వరమాధురి సంస్థలు సంయుక్తంగా రాష్ట్ర స్థాయి అన్నమాచార్య సంకీర్తనల పోటీలు అట్టహాసంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి సూడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమానికి లీడ్ ఇండియా ఫౌండేషన్ అధ్యక్షుడు కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి సభాధ్యక్షత వహించగా, స్వరమాధురి అధ్యక్షుడు కేబీ శర్మ, గౌరవ అతిథిగా డాక్టర్ గండ్ర లక్ష్మణ్ రావు, ఏజే అనంతరావు, ఇనుగుర్తి రమేశ్, వడకాపురం జగదీశ్వరాచారి, పోరెడ్డి శ్రీహరి రెడ్డి, జాలి రవీందర్ రెడ్డి, డాక్టర్ శ్రీలత మోహన రెడ్డి హాజరయ్యారు. నాలుగు విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విజేతలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈ కీర్తనల పోటీలకు న్యాయనిర్ణేతగా కెప్టెన్ నరహరి శర్మ, గుండి జగదీశ్వర శర్మ, సుకృతి మేఘమాల, బ్రహ్మాండం శ్రీ కుమారి సేవలు అందించారు.

సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

తెలంగాణచౌక్, మే 3: కేంద్రం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 20న తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేశ్ పిలుపునిచ్చారు. ఈ మేరకు పలు పారిశ్రామిక కంపెనీల యాజమాన్యాలకు శనివారం సమ్మె నోటీసులు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సార్వత్రిక సమ్మెలో 12 జాతీయ కార్మిక సంఘాలు పాల్గొంటున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్మికుల హక్కులను హరించేలా, కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా చట్టాలను సవరిస్తున్నదని మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలన్నారు. కనీస వేతనం రూ.26 వేలు, సమాన పనికి సమాన వేతనం, కార్మికుల సామాజిక భద్రత, పీఎఫ్, బీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను పోరాటాలతో అడ్డుకోవాలన్నారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఇక్కడ నాయకులు మహేందర్, అశోక్, భూషణ్, శ్రీనివాస్ ఉన్నారు.

దుర్బుద్ధితో పాక్ దాడి: సీబీఐ మాజీ జేడీ లక్ష్మీ నారాయణ

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న లక్ష్మీనారాయణ

కమాన్‌చౌరస్తా, మే 3 : భారత్ స్నేహ హస్తం అందిస్తుంటే పాక్ మాత్రం దుర్బుద్ధితో దాడి చేసిందని సీబీఐ పూర్వ జాయింట్ డైరెక్టర్ వీవీ లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. పహల్గాం ఘటనానంతరం భారత్ వ్యూహాత్మక అడుగులు-పరిణామాలు ప్రజ్ఞాభారతి-కరీంనగర్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం ఏర్పాటు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయగా, ఈ సమావేశానికి ప్రధానవక్తగా లక్ష్మీనారాయణ హాజరై మాట్లాడారు. పాక్ ఆక్రమిత కశ్మీర్ ఎప్పటికీ భారత్‌లో భాగమేనని స్పష్టం చేశారు. ప్రస్తుతం అంతర్జాతీయంగా పాక్ ఒంటరి అయిందని, తాలిబాన్లు, ఇరానియన్లు ప్రపంచమంతా భారత్ వైపు ఉందని పేర్కొన్నారు. కార్యక్రమానికి గాజుల రవీందర్ సభాధ్యక్షతన వహించగా, అతిథులుగా ప్రజ్ఞాభారతి రాష్ట్ర గవర్నింగ్ కౌన్సిల్ సభ్యులు డాక్టర్ ఎల్.రాజభాస్కర్ రెడ్డి, సీఏ నిరంజనాచారి, బీఎన్ శర్మ, మందల నగేశ్ రెడ్డి, జె.సత్యనారాయణ రెడ్డి, దేశిని శ్రీనివాస్, వెచ్చ మురళి, చక్రవర్తుల రమణాచారి తదితరులు హాజరయ్యారు.

డబుల్ ఫీడింగ్ స్తంభాలకు రెడ్ మార్కింగ్

ముకరంపుర, మే 3: విద్యుత్ ప్రమాద నివారణ చర్యల్లో భాగంగా నగరంలోని డబుల్ ఫీడింగ్ స్తంభాలను సూచించేలా విద్యుత్ సిబ్బంది రెడ్ మార్కింగ్ చేశారు. సాధారణంగా స్తంభాలకు ఒకే వరుసలో లైన్‌లు వెళ్తుంటాయి. అయితే కొన్ని ప్రాంతాల్లో తప్పనిసరిగా ఒకే స్తంభానికి రెండు వేర్వేరు లైన్లను తీసుకువెళ్లాల్సిన పరిస్థితి ఉంది. విద్యుత్ సిబ్బంది, వినియోగదారులు ప్రమాదాల బారిన పడకుండా అప్రమత్తం చేసేలా సెక్షన్ల వారీగా డబుల్ ఫీడింగ్ స్తంభాలను గుర్తించి మార్కింగ్ పనులు చేపట్టారు. కరీంనగర్ టౌన్-8 సెక్షన్ పరిధిలో ఏఈ ఫసి అహ్మద్, ఎస్ఎల్ ఎల్ఐ మహేందర్ రావు సూచన మేరకు శనివారం లైన్ మెన్ అసిరి ప్రకాశ్, జీ అనిల్, రమేశ్, చారి కాపువాడ, మారుతీనగర్, హౌసింగ్ బోర్డ్ ఏరియాల్లో మార్కింగ్ పనులు పూర్తి చేశారు. అధికారులు సిబ్బందిని అభినందించారు.

దరఖాస్తుల ఆహ్వానం

కొత్తపల్లి/చిగురుమామిడి, మే 3 : కొత్తపల్లి మండలం ఎలగందల్, చిగురుమామిడి మండలం చిన్న ములకనూర్ మోడల్ స్కూళ్లలో 2025-2026 విద్యా సంవత్సరానికి గానూ ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని ప్రిన్సిపాల్స్ కొడిమ్యాల శ్రీనివాస్, హర్జిత్ కౌర్ వేర్వేరు ప్రకటనల్లో పేర్కొన్నారు. పదో తరగతి పాసైన విద్యార్థులు అందరూ వెబ్ సైట్ http://183.82.97.97/mstg ద్వారా ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఎంఈసీ గ్రూపుల్లో ప్రవేశం కోసం ఈనెల 20వ తేదీలోగా ఉచితంగా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేస్తారని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

డంప్ యార్డును తరలించాలి

తెలంగాణచౌక్, మే 3: నగరంలోని బైపాస్ రోడ్‌లోగల డంప్ యార్డును వెంటనే మరో చోటికి తరలించాలని సీపీఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. నగరంలోని ఆ పార్టీ కార్యాలయంలో శనివారం మాట్లాడుతూ, డంప్ యార్డు నుంచి వస్తున్న మంటలు, పొగ వల్ల అలకాపురి, కోతిరాంపూర్, గణేశ్‌నగర్, హనుమాన్‌నగర్, పోచమ్మవాడ, కట్టరాంపూర్, మారుతీనగర్, అల్గునూర్ కాలనీ ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. డంప్ యార్డును మరో చోటికి తరలించాలని కాలనీ వాసులు ఎన్ని సార్లు మొరపెట్టుకున్నా మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కాలనీ వాసులకు మద్దతుగా మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు పైడిపల్లి రాజు, న్యాలపట్ల రాజు ఉన్నారు.

'సాహితీ కోశం' కోసం రచయితల వివరాలకు ఆహ్వానం

కమాన్‌చౌరస్తా, మే 3: కరీంనగర్ జిల్లా పరిధిలోని కవులు, రచయితల సమగ్ర వివరాలతో కూడిన సాహితీ వాఙ్మయ సూచీ రూపకల్పన కోసం సమకాలీన రచయితల వివరాలను ఆహ్వానిస్తున్నట్లు పుస్తక సంపాదకుడు కూకట్ల తిరుపతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కరీంనగర్ కొత్త జిల్లా పరిధిలోని పుట్టిన ఊరు గల కవులు, రచయితలు ఏదైనా ప్రక్రియలో ఒక పుస్తకమైనా అచ్చు వేసి ఉండాలని పేర్కొన్నారు. ఈ గ్రంథం కోసం రచయిత తన పేరు, పుట్టిన తేదీ, గ్రామం, తల్లిదండ్రుల పేర్లు, వృత్తి, ముద్రిత పుస్తకం, పుస్తకాల పేర్లు, అచ్చు వేసిన సంవత్సరం, ప్రస్తుత నివాసం, ఫోన్ నంబరు, పాస్‌పోర్ట్ సైజ్ ఫొటోను ఏప్రిల్ 15వ తేదీలోగా 9949247591 నంబర్‌కు వాట్సాప్ చేయాలని కోరారు. పుస్తకాలను కూకట్ల తిరుపతి, ఇంటి నం. 2-3-207/2/4/ఇ/1, వాసుదేవ కాలనీ, రోడ్డు నంబరు 7, కట్టరాంపూర్, కరీంనగర్-505001 చిరునామాకు పోస్టు ద్వారా పంపాలని సూచించారు.

విద్యతోనే ఉజ్వల భవిష్యత్

కలసాంజ్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

మానకొండూర్, మే 3: విద్యతోనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. మండలంలోని పోచంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన కలసాంజ్ ఇంటర్నేషనల్ స్కూల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రపంచంలో పలు దేశాల్లో విద్యనందిస్తున్న కలసాంజ్ విద్యాసంస్థల నిర్వాహకులు గ్రామీణ ప్రాంత విద్యార్థులకు విద్య నందించడానికి మానకొండూర్ మండలంలో స్కూల్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో సుడా చైర్మన్ నరేందర్‌రెడ్డి, హైకోర్టు మాజీ జడ్జి జీ చంద్రయ్య, రెవరెండ్ ఫాదర్స్ ఉడుముల బాల, పెడ్రా అగ్వాడో, స్టాలిన్, విజయపాల్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, శ్రీకాంత్, కిరణ్, ఏజీఆర్ కన్‌స్ట్రక్షన్ ఎండీ అంబటి జోజిరెడ్డి, అమిత్‌రెడ్డి పాల్గొన్నారు.

డంప్ యార్డు సమస్య పరిష్కరించాలి

నిరసన ర్యాలీలో పాల్గొన్న వరసిద్ధి నగర్ కాలనీ వాసులు

కార్పొరేషన్, మే 3: నగరంలోని డంప్ యార్డు వల్ల తాము అనేక సమస్యలు ఎదుర్కొంటున్నామని, వెంటనే వాటిని పరిష్కరించాలని స్థానిక వరసిద్ధినగర్ కాలనీ ప్రజలు శనివారం ఉదయం కోతిరాంపూర్ నుంచి డంప్ యార్డు వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం డంప్ యార్డు వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ, డంప్‌యార్డు నుంచి వస్తున్న పొగతో ఇండ్లల్లో ఉండలేకపోతున్నామని, ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు శ్వాస సంబంధిత సమస్యలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నగరపాలక సంస్థ అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలన్నారు. లేకపోతే రానున్న రోజుల్లో తమ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఐలేందర్, కాలనీవాసులు గోపి, రమేశ్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

కొనసాగిన డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర

సైదాపూర్, మే 3: మండలంలోని బొమ్మకల్, గొడిశాల, గుజ్జులపల్లి, ఎల్లంపల్లి, రాములపల్లి గ్రామాల్లో మహిళా సంఘాలు, హుస్నాబాద్ జేఏసీ ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన పోరు యాత్ర కొనసాగింది. ఇందులో భాగంగా ఆయా గ్రామాల్లో ర్యాలీలు నిర్వహించి అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అనర్థాలను గ్రామస్తులకు వివరించారు. మత్తు పదార్థాలకు ప్రతి ఒక్కరూ దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో జేఏసీ నియోజకవర్గ చైర్మన్ కవ్వ లక్ష్మారెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ డ్యాగల సారయ్య, ఏపీఎం కుమారస్వామి, సీసీలు శ్రీనివాస్‌రెడ్డి, దేవేందర్, పద్మ, శ్రీదేవితో పాటు నాయకులు, మహిళా సంఘాల బాధ్యులు, సభ్యులు పాల్గొన్నారు.

భూపాల పట్నం వాసికి జాతీయ స్థాయి పురస్కారం

చొప్పదండి, మే 3: సామాజిక సేవా కార్యక్రమాలకు గానూ మండలంలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన సామాజిక సేవకుడు, బ్లడ్ డొనేషన్ మోటివేటర్ గొల్లపెల్లి నరేశ్ జాతీయ యంగ్ ఇండియన్ సేవా పురస్కారం అందుకున్నారు. యంగ్‌ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ సంస్థ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి అవార్డు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్, ప్రెసిడెంట్ బాలు, సంస్థ సభ్యులు నరేశ్‌కు అభినందనలు తెలిపారు.

7న ఉద్యోగ మేళా

కమాన్‌చౌరస్తా, మే 3 : జిల్లాలోని నిరుద్యోగ యువకులకు హైదరాబాద్‌లోని కేఎన్ గ్రూప్‌లో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 7న కశ్మీర్‌గడ్డలోని ప్రభుత్వ ఈ-సేవ కేంద్రంలో జిల్లా ఉపాధి కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై తిరుపతి రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కేఎన్ గ్రూప్‌లో వేర్‌హౌస్ అసోసియేట్ 30 పోస్టులు ఉన్నాయని తెలిపారు. 10 తరగతి, ఆపై పాసైన పురుష అభ్యర్థులు ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. ఎంపికైన వారికి రూ. 16 వేల వేతనం ఉంటుందని తెలిపారు. మరిన్ని వివరాలకు 72076 59969, 63095 18695 , 70931 72221 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

కెనరా బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ) Filling Syndicate
కరీంనగర్ శాఖ
2-3-136, మోర్ సూపర్ మార్కెట్ పైన, 1వ అంతస్తు, కమాన్ సర్కిల్ సమీపాన, కరీంనగర్-505 001.

వాహనం వేలం అమ్మకం ప్రకటన

కెనరా బ్యాంక్ కరీంనగర్ శాఖ, కమాన్ సర్కిల్ సమీపాన, కరీంనగర్-505 001నే వేలం వేయబడు దిగువ తెలిపిన చరాస్తులను కొనుగోలు చేయుటకు ప్రజల నుండి ఆహ్వ్వ కోరబడుచున్నవి:
రుణగ్రహీత(లు): శ్రీ చావరియా ధరమ్ సింగ్, తండ్రి: చోట జై సింగ్, ఇ.నెం. 4-5-313, వాల్మీకి నగర్, కరీంనగర్, తెలంగాణ-505 001 (A/c No.170000875134) నుండి కెనరా బ్యాంక్, కరీంనగర్ శాఖకు బకాయి రూ. 9,48,572.93, దానిపై బ్యాంక్ చార్జీలను రాబట్టుకొనుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టబడిన, ఫాలోఅప్ కొరకు కెనరా బ్యాంకు, కరీంనగర్ శాఖ ద్వారా స్వాధీనం చేసుకోబడిన దిగువ వివరించిన చరాస్తులు "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అదే" ప్రాతిపదికన 27-05-2025న ఉ॥ 11.00 గం. నుండి మ॥ 12.00 గం. వరకు విక్రయింపబడుతుందని ముఖ్యంగా రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. బయానాను 26-05-2025న లేదా ఆలోగా సా॥ 4.00 గం.లోగా డిపాజిట్ చేయవలెను.

చరాస్తి ఐటంల వివరాలు మరియు పూర్తి వివరణ

చరాస్తులు (ఐటంల వివరణ)	రిజర్వు ధర	బయానా మొత్తం
ఐషర్ 380 USJ ట్రాక్టర్ BSIIIA రిజిస్ట్రేషన్ నెం. TS 02 UD 1145	రూ. 4,86,000/-	రూ. 48,600/-

1) ఆఫర్ లెటర్ మరియు కెనరా బ్యాంక్ పేరున DD/RTGS /NEFTని రిజర్వు ధరలో 10% బయానా (గెలుపొందని బిడ్డర్లకు వాపసు చేయబడుతుంది)తో పాటు సీల్డు కొటేషన్లు కోరబడుతున్నవి. 2) వేలం తేది & సమయం: శాఖ ఆవరణలో 27-05-2025 న ఉ॥ 11.00 గం.నుండి మ॥ 12.00 గం.వరకు. 3) కొటేషన్ల దాఖలు కొరకు చివరి తేది: 26-05-2025న సా॥ 4.00 గం. వరకు. 4) గెలుపొందిన బిడ్డర్లు అమ్మకం ధరలో 25% (ఇది వరకే చెల్లించిన బయానా కలుపుకుని) అతని / ఆమె పేరున అమ్మకం కొట్టివేయబడిన వెంటనే మరియు అమ్మకం నిర్ధారణ తేదీ నుండి 15 రోజులలో మిగిలిన మొత్తాన్ని చెల్లించాలి. అమ్మకం ధర చెల్లించుటలో గెలుపొందిన బిడ్డరు విఫలమైతే, అతని డిపాజిట్ చేసిన మొత్తం జప్తు చేయబడుతుంది. 5) సీల్డు కొటేషన్లు దాఖలుకు ముందు వాహనం తనఖీ చేసుకొనుట మరియు తమకు తాము సంతృప్తి చెందుట కాగోరు బిడ్డర్ల బాధ్యత. 6) కాగోరు బిడ్డర్లు బిడ్ దరఖాస్తులతో సహా KYC డాక్యుమెంట్లు దాఖలు చేయాలి. 7) ఎటువంటి కారణం తెలియజేయకుండా వేలం వాయిదా వేయుట / రద్దు చేయుట లేదా నియమ న